క్లుప్తంగా

ప్రజాస్వామ్యయుతంగా నడుచుకోవాలి



కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

కారేపల్లి: ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యయుతంగా నడుచుకోవాలని సింగరేణి సీఐ తిరుపతి రెడ్డి అన్నారు. గురువారం కారేపల్లిలో సుమారు 100 మంది కేంద్ర బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. అనంతరం కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో సీఐ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా.. ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే బైండోవర్ కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎన్.రాజారాం, ఏఎస్సై నాగరాజకుమారి, కానిస్టేబుల్‌లు పాల్గొన్నారు.

'మార్పు' స్వచ్ఛంద సంస్థ చేయూత



మోదుగు సుధాకర్‌కు రూ.5 వేల నగదు అందజేస్తున్న రజిత

వైరా: వైరా మున్సిపాలిటీ శాంతినగర్ నివాసి మోదుగు సుధాకర్ గత కొంత కాలంగా గొంతు కేన్సర్‌తో బాధ పడుతుండటంతో ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత గురువారం మోదుగు సుధాకర్‌కు రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దాతలు ముందుకు వచ్చి నిరుపేద అయిన సుధాకర్‌ను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహనరావు, జీవీ రామన్, ఆదూఇ ప్రేమ్‌కుమార్, గొల్లమందల బాబు, కుదురుపాక సుధాకర్, నాగేశ్వరరావు, దేవకర్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని జవహర్‌నగర్ శ్రీకృష్ణ మందిరాన్ని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంగా పునఃప్రతిష్ఠ మహోత్సవ పూజలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో మంగళతోరణం, విఘ్నేశ్వరపూజ, అకల్మష హోమం, గోపూజ, యాగశాల పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలు, భక్తబృందం ఆధ్వర్యాన ఆలయ అలంకరణ, పూజా నిర్వహణ కోసం పూలను సిద్ధం చేశారు. కామవరపుకోటకు చెందిన శ్రీలక్ష్మీహయగ్రీవ లలితశ్రీపీఠం నిర్వాహకులు సుదర్శనం రామదుర్గా కుమారాచార్యులు ఆధ్వర్యాన వేదపండితులతో పునఃప్రతిష్ఠ పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

అన్నదానం

మధిర: మధిర పట్టణంలోని మదర్‌థెరిస్సా సేవా సదనం మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో కంచికచర్ల గ్రామానికి చెందిన సాయి నందిని స్వీట్స్, బేకరీ దుకాణం యజమాని రవికుమార్ గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రవికుమార్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మదర్ థెరిస్సా సేవా సదనం మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నిర్వాహకులు అభినందనలు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ మల్లికార్జున్‌రావు

మధిర: మధిర ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వాసవి హాస్పిటల్ అధినేత డాక్టర్ మల్లికార్జున్‌రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని తెలిపారు. చలివేంద్రం దాతలు హాసిని ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొల్లెద్దు సంధ్య, ఆర్టీసీ కండక్టర్ అరుణకుమారి లకు కృతజ్ఞతలు తెలిపారు. మధిర ఆర్టీసీ డిపో మేనేజర్ శంకర్‌రావు, మెకానికల్ అసిస్టెంట్ మేనేజర్ వెంకటేశ్వర రావు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు వెంకటలక్ష్మి నర్సింహారావు, రెవరెండ్ ఏసుపాదం పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈద్



ముస్లింల పవిత్ర పర్వదినం అయిన రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఈద్గాల్లో, మజీద్‌ల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం రంజాన్ పవిత్రతను మత గురువులు వివరించారు. నమాజ్ అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆ తర్వాత గ్రామప్రజలకు సేమియాలను అందించారు. పేదలకు నగదు, నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



మధిర: ఖాజీపురంలో.. ప్రార్థనలో పాల్గొన్న ముస్లింలు



ముదిగొండ: ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



సత్తుపల్లిటౌన్: శుభాకాంక్షలు తెలుపుతున్న సండ్ర వెంకటవీరయ్య



సత్తుపల్లి ఈద్గాలో ప్రార్థన చేస్తున్న ముస్లింలు



బోనకల్: ముష్టికుంట్లలో..



పెనుబల్లిలో..



వైరా: ప్రార్థనలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జైపాల్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ రాజశేఖర్



కొణిజర్ల: ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం సోదరులు



చింతకాని: లచ్చగూడెం గ్రామంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



తల్లాడ: మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ఎర్రుపాలెం: ఈద్గాలో..



వైరారూరల్: ఖానాపురం ఈద్గాలో నమాజ్..





శుభాకాంక్షలు చెప్పుకుంటున్న చిన్నారులు



సత్తుపల్లిరూరల్: తుంబూరు ఈద్గాలో..



కల్లూరులో..



కారేపల్లిలో..



ఏన్కూరు: తిమ్మారావుపేట మసీదులో నమాజ్ చేస్తున్న ముస్లింలు

అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే



జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి, నాయకులు

సత్తుపల్లిరూరల్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మంజిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యాన మహాత్మజ్యోతిరావు పూలే జయంతిని గురువారం స్థానిక మెయిన్‌రోడ్‌లోని మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, జిల్లా కాంగ్రెస్ నాయకులు దయానంద్‌లు జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతి ప్రగతికి నిత్య స్ఫూర్తి ప్రధాత, బడుగు, బలహీనవర్గాల కోసం జీవితమంతా ఒంటరిగా పోరాడిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావుపూలే అని వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు దుస్సా వెంకటేశ్వర్లు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగన్న, బోయిన పుల్లారావు, కాంగ్రెస్ నాయకులు నర్సింహారావు, చెన్నారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ సుజలరాణి, కౌన్సిలర్లు రాంబాబు, పద్మజ్యోతి, ఎన్‌సీపీ పొలిటికల్ వింగ్ నేషన్ అధ్యక్షుడు అలవాల కరుణాకర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు, రజక సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు నాగభూషణం, సామేలు, శ్రీనివాస్, ప్రసాద్, పెనుబల్లి మండల అధ్యక్షుడు కమలాకర్, రాములు, రంగారావు, వెంకటేశ్వరరావుతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోరాట చరిత్ర ఏఐకేఎస్‌దే..

వైరా/కొణిజర్ల/తల్లాడ: రైతాంగ సమస్యల పరిష్కారం కోసం దేశ వ్యాప్తంగా పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఏఐకేఎస్‌దే అని రైతు సంఘం నాయకులు దొండపాటి రమేష్, మాదినేని రమేష్, బొంతు రాంబాబు తెలిపారు. ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం వైరా, కొణిజర్ల, తల్లాడలోని గోపాలపేట గ్రామంలో ఏఐకేఎస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతు వ్యతిరేక విధానాలు వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో నాయకులు స్వర్ణ రమేష్, తండు సోమయ్య, కొమ్మినేని వెంకయ్య, రాయల వెంకయ్య, పొట్టబత్తిని వెంకటేశ్వర్లు, దొడ్డపిన్ని వెంకటేశ్వర్లు, పాముల వీరేష్, గొడ్డుగొర్ల గిరి, రామకృష్ణ, మల్లెంపాటి రామారావు, చింతనిప్పు చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యురాలు బొంతు సమత, వీరభద్రం, సాంబశివ



వైరాలో జెండా ఆవిష్కరిస్తున్న బొంతు రాంబాబు

రావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, నరసింహారావు, అమరేంద్ర, కృష్ణమూర్తి, రవి, కృష్ణవేణి, మధు, నాగేశ్వరరావు, సుధాకర్, రమణ, శీలం సత్యనారాయణరెడ్డి, మాచర్ల భారతి, శీలం ఫకీరమ్మ, నల్లమోతు మోహన్‌రావు, పేరసాని వెంకటయ్య, సుంకర కృష్ణయ్య, పేరసాని రాజేశ్వర్‌రావు, రాంబాబు, గోపాల్‌రావు, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

లైట్లు వితరణ



దేవాలయానికి ఎల్‌ఈడీ లైట్లు అందజేస్తున్న దృశ్యం

కారేపల్లి: మండలంలోని భాగ్యనగర్‌తండా గ్రామ పంచాయతీ సామ్యతండా గ్రామంలో కొలువుతీరిన 21మెట్ల శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవాలయానికి గురువారం రాంకోటి నాలుగు ఎల్‌ఈడీ లైట్లను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ హీరాలాల్, బన్సిలాల్, వాంకుడోత్ సక్రు, గుగులోత్ మోహన్, అజ్మీర సామ్య, ధరావత్ కల్యాణ్, వాంకుడోత్ రాంచందర్, కల్యాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక కుంకుమార్చన

కారేపల్లి: మండల పరిధిలోని భాగ్యనగర్‌తండా (మున్యాతండా, డీబీసెంటర్) గ్రామంలో ఈ నెల 11 నుంచి 14 వరకు బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమాలను వేదపండితులు వేల్పుల వీరస్వామి శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. కాగా.. గురువారం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

16నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలు

ముదిగొండ: మండలపరిధిలోని ముత్తారంలో శ్రీసీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 16నుంచి 21వరకు నిర్వహించనున్నట్లు దేవాదాయశాఖ అధికారి సమత తెలిపారు. ముత్తారంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో గురువారం బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. 16న అంకురారోహణ, ధ్వజారోహణ, 17న స్వామివారి ఎదుర్కోలు, కల్యాణ మహోత్సవం. 18, 19 న స్వామి వారి పట్టాభిషేక మహోత్సవం, ముత్తారం, వనంవారికిష్టాపురంలలో తిరువీదుల గరుడసేవ, 21న శ్రీపుష్పయాగోత్సవం, ద్వాదశ ప్రదక్షిణ సేవలు, శ్రీస్వామివారి పవళింపు సేవకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవాదాయశాఖ అధికారులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

మధిర: మండలంలోని చిలుకూరు గ్రామ ప్రజలు గత కొద్దిరోజులుగా తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన గ్రామ తాజా మాజీసర్పంచ్ నిడమానూరి సంధ్య, మండల కాంగ్రెస్ నాయకులు వంశీ దంపతులు ప్రజల దాహార్తిని తీర్చేందుకు భగీరథ ప్రయత్నం చేశారు. దీనిలో భాగంగా గురువారం సుదూర ప్రాంతంలో ఉన్న బోరు నుంచి సొంత నిధులతో పైపులైను ఏర్పాటు చేసి ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించారు. దీనితో గ్రామప్రజలు వారిని అభినందించారు.

పరామర్శ



వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మంద కృష్ణమాదిగ

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఎమ్మార్పీస్ సీనియర్ నాయకుడు దేవరకొండ వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. గురువారం ఆయన దశదిన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ హాజరై మృతుడి చిత్రపటానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ సునీల్‌మాదిగ, మండల కమిటీ అధ్యక్షుడు వరయ్య మాదిగ, ఎంపీపీ శిరీష, నాయకులు సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్ మాదిగ, అంజయ్య, జయాకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, కోటా రాంబాబు, ఏపూరి వెంకటేశ్వరరావుమాదిగ, దేవరకొండ రాజీవ్‌గాంధీ,కడియం శ్రీనివాసరావు, ఊటుకూరు రత్నాకర్, దేవరకొండ చిరంజీవి,సగ్గుర్తి రవి, రాజేష్, కిషోర్, శ్రీను, కాంతారావు, రమేష్, సామేలు, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మంచి నడవడిక



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



జలబిందెలతో ప్రదర్శనగా వస్తున్న మహిళా భక్తులు

కారేపల్లి: ఆధ్యాత్మిక చింతనతో మంచి నడవడిక అలవరుతుందని, ఆత్మస్థైర్యం, ఆత్మ విశ్వాసం సిద్ధిస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం ఇల్లందు పట్టణ సమీపంలో ఉన్న కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువుతీరిన శ్రీకోటమైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు గురువారం రెండోరోజు వైభవంగా నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ, పర్సా ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా.. మహిళా భక్తులు జలబిందెలతో ఆలయానికి ప్రదర్శనగా వచ్చారు. రుద్రాభిషేకం, జలబిందెల అభిషేకము, శ్రీమహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి, బగళా ముఖి మంత్రహోమములను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా.. ది ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్, సీడ్స్ అసోసియేషన్ ఇల్లందు వారిచే అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో పర్సా ట్రస్టు చైర్మన్ పర్సా పట్టాభిరామారావు – విజయలక్ష్మి దంపతులు, ఈఓ వేణుగోపాలాచార్యులు, సిబ్బంది మూడ్ మోహన్ చౌహాన్, పర్సా సాయి, ఆలయ ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాసశర్మ, బీఆర్ఎస్ నాయకులు అజ్మీర వీరన్న, జాల సాంబ తదితరులు పాల్గొన్నారు.

గీతా మందిరం నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

మధిర: మధిర పట్టణంలోని వేణుగోపాలస్వామి గీతా మందిరం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గొండేల సూర్యప్రకాశ్‌రావు, ఉపాధ్యక్షులు శీలం వెంకటరెడ్డి, కోమటిడి శ్రీనివాసరావు, మందడపు శ్రీనివాసరావు, కల్యాణపు సుబ్బారావు, నున్నా బ్రహ్మారెడ్డి, కేతేపల్లి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గోనుగుంట్ల వెంకట మాణిక్యాలరావు, సంయుక్త కార్యదర్శులు గూడెల్లి సత్యనారాయణ, బండారుపల్లి వెంకట నారాయణ, అదనపు కార్యదర్శి మహంకాళి వెంకట శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి మహంకాళి రామకృష్ణ తిలక్, కోశాధికారి వేమూరి సునీల్‌కుమార్, గౌరవ సలహాదారు కర్లపూడి వాసు, వేముల ఆంజనేయులు, బిక్కి కృష్ణప్రసాద్, కపిలవాయి జగన్‌మోహన్‌రావు, ముత్తవరపు వెంకటేశ్వరరావు, చెరుకూరి నాగార్జున్, కృష్ణారావు, నున్నా కృష్ణప్రసాద్, కార్యవర్గ సభ్యులు జంగాల మధు, బాజీనేని నాగరాజు, సంబూరి వాసు, కొల్లి నర్సింహారావు, పంగా వెంకట శివరామకృష్ణ, వాసిరెడ్డి ఈశ్వరరావు, అమ్మబాలకర ఆంజనేయులు, గూడె రాము, కొండవీటి నారాయణరావు, మహిళా కార్యవర్గ సభ్యులు పెరమాళ్ల దుర్గారాణి, ఈదర కల్యాణి, జమ్ముల శిరీష, చిరుమామిళ్ల విజయరాణి, గుర్రం యశోద, కల్యాణపు లక్ష్మీ, అర్చకులు రాయప్రోలు కృష్ణప్రసాద్ శర్మ, విజయ్‌కుమార్ శర్మ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో వర్తక సంఘం వేంకటేశ్వర స్వామి ఆలయ అధ్యక్షుడు వేముల తిరుపతిరావు, టీడీపీ మధిర అర్బన్ అధ్యక్షుడు మల్లాది హనుమంతురావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేకూరి శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా ఏటీఎంలు

మధిర: మధిర పట్టణంలో ఉన్న పలు ఏటీఎంలు అలంకారప్రాయంగా ఉన్నాయి. నియోజకవర్గ కేంద్రమైన మధిరలో యూనియన్ బ్యాంక్, ఎస్‌బీఐ, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భద్రాద్రి కో–ఆపరేటివ్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ తదితర బ్యాంకులతో పాటు పలు ప్రైవేట్ బ్యాంకులకు ఏటీఎం కేంద్రాలు ఉన్నాయి. వీటిలో కొన్ని కేంద్రాల్లో మాత్రమే నగదు అందుబాటులో ఉంటుంది. కొన్ని కేంద్రాల్లో ఎనీ టైం నో మనీ అన్నట్లుగా ఉంది. ఇంకొన్ని చోట్ల ఏసీలుకూడా పనిచేయడం లేదు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మధిర మెయిన్ బ్రాంచ్‌లో క్యాష్ డిపాజిట్ మిషన్ పనిచేయకపోవడంతో డబ్బులు డ్రా చేయలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఏటీఎం కేంద్రాల్లో పూర్తిస్థాయిలో నగదు ఉంచడంతోపాటు మౌళిక వసతులు కల్పించాలని వినియోగదారులు కోరుతున్నారు.



మిషన్ పనిచేయడం లేదని పెట్టిన బోర్డు



క్యాష్ డిపాజిట్ పనిచేయని ఎస్‌బీఐ ఏటీఎం సెంటర్